


సామూహిక ఎలుకల నిర్మూలన చేపట్టాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

రైతులంతా సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టాలని సర్పంచ్ జల్లి బాలరాజు అన్నారు. పుల్లేటికుర్రులో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నిర్మూలనకై బ్రొమోడయోలిన్ అందుబాటులో ఉందని వ్యవసాయాధికారి కె.ధర్మప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.చినబాబు, ఎంపిటిసి వడలి కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ వీరా రవి, రైతు సంఘ నాయకులు రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎఒ ధర్మ ప్రసాద్

ముందే స్థానిక సమరం


- కసరత్తులు ప్రారంభించిన ఈసీ
- సిద్ధమవుతున్న ఆశావహులు
- వచ్చే నెల 15లోగా వార్డుల పునర్విభజన
- నవంబర్ 15లోగా ఓటర్ల జాబితా

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

మూడు నెలల ముందే స్థానిక సంస్థలు ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధపడుతోంది. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఫ్రీ ఎలక్షన్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. 2026 జనవరిలో పంచాయతీ ఎన్నికలు, జులై నుంచి ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకోవాలని ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. అనుకున్న దానికంటే మూడు నెలల ముందుగానే పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయనే సంకేతాలు రావడంతో గ్రామాల్లో అప్పుడే ఎన్నికల సందడి మొదలైంది. సర్పంచ్ స్థానాలకు పోటీ చేసే ఆశావహులు పావులు కదపడం మొదలుపెట్టారు. వచ్చే ఏడాది జనవరిలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల, ఎన్నికల నిర్వహణ అదే రోజు ఫలితాలను వెల్లడించేందుకు ఎన్నికల సంఘం సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అక్టోబర్ 15లోగా వార్డుల పునర్విభజన, డిసంబరు 15లోగా రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఈసీ ఆదేశాలు ఇచ్చింది. నవంబర్ 15లోగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని, 30లోగా పోలింగ్ కేంద్రాలను ఖరారు చేయాలని యంత్రాంగానికి ఆదేశాలు ఇచ్చింది.

ఉత్సాహంగా ఆశావహులు

కాకినాడ జిల్లాలో 21 మండలాల పరిధిలో 412 గ్రామాలుండగా 385 గ్రామ పంచాయతీలున్నాయి. ఇందులో4,328 వార్డులున్నాయి. సుమారు 430 ఎంపిటిసి స్థానాలు, 20 జడ్‌పిటిసి స్థానాలున్నాయి. సాధారణ సమయానికంటే మూడు నెలలు ముందుగానే ఎన్నికలు జరపనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో ఆశావహులు ఉత్సాహంగా కనిపిస్తున్నారు. తొలిత పంచాయతీ ఎన్నికలు జరగనుండడంతో ఆయా గ్రామాల్లో ఇప్పుడిప్పుడే రాజకీయ వాతావరణం వేడెక్కుతుంది. గ్రామ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనుండడంతో పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు ఇప్పటి నుంచే ప్రయత్నాలను చేస్తున్నారు. ఆయా పంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారు కావలసి ఉంది. ఈ నేపథ్యంలో తమకు అనుకూలంగా రిజర్వేషన్లు వస్తాయని భావిస్తున్న పలువురు తమ ప్రయత్నాల్లో కొనసాగుతున్నారు. ఎలాగైనా గ్రామపంచాయతీలో పట్టు సాధించాలని తాపత్రయంతో సాగుతున్నారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా ముందున్నామంటూ సంకేతాలు ఇస్తున్నారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. తమకే అవకాశం ఇవ్వాలంటూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో



నిమగ్నమయ్యారు. గతం కంటే భిన్నంగా గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపిస్తామంటూ హామీలను సైతం ఇస్తున్నారు. కులాలు, వర్గాల వారీగా కలుస్తూ తమ తమ ప్రతిపాదనను వాళ్ళ ముందు ఉంచుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో టిడిపి, జనసేన ముఖ్య నేతలు చుట్టూ తిరుగుతున్నారు. పంచాయతీల్లో పట్టు కోసం ఆశావాహులు చేయని ప్రయత్నం అంటూ లేదు.

గతంలో ఇలా...

2021 ఫిబ్రవరి 8న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 1103 పంచాయతీలకు నాలుగు దశల్లో ఎన్నికలు జరిగాయి. తొలి దశలో కాకినాడ, పెద్దాపురం డివిజన్లలో నిర్వహించారు. కాకినాడ డివిజన్లో 140 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నోటిఫై చేయగా, 13 స్థానాలకు ఎన్నిక ఏకగ్రీవయ్యాయి. మిగిలిన 127 స్థానాలకు 345 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 1622 వార్డు సభ్యుల స్థానాలకు, 430 స్థానాలకు ఎన్నిక ఏకగ్రీవం కాగా మిగిలిన 1191 స్థానాలకు 2,650 మంది అభ్యర్థులు అప్పట్లో పోటీలో నిలిచారు. పెద్దాపురం డివిజన్ పరిధిలో 226 సర్పంచ్ స్థానాలకు గానూ 17స్థానాలకు ఎన్నిక ఏకగ్రీవం కాగా, మిగిలిన 209 స్థానాలకు 571 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. 2478 వార్డు సభ్యుల స్థానాలకు, 396 స్థానాలు ఏకగ్రీవమై మిగిలిన 2,082 స్థానాలకు 4704 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తంగా 336 సర్పంచ్ స్థానాలకు 916 మంది సర్పంచ్ అభ్యర్థులు, 3,273 వార్డు సభ్యుల స్థానాలకు 7,354 మంది అభ్యర్థులు పోటీ చేశారు.

ఎంపిటిసి, జడ్‌పిటిసి స్థానాలకు 2021 ఏప్రిల్ 8న ఎన్నికలు పూర్తయ్యాయి. ఉమ్మడి జిల్లాలో 3,561 పోలింగ్ కేంద్రాల్లో 61 జెడ్పిటిసీ స్థానాలు, 999 ఎంపిటిసి స్థానాలకు జరిగిన ఎన్నికలలో 64.05 శాతం పోలింగ్ నమోదయింది. మొత్తం 29,97,485 మంది ఓటర్లుండగా 19,19,961 మంది తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. అయితే కోర్ట్ ఆదేశాల మేరకు అప్పట్లో ఫలితాల వెల్లడి బాగా ఆలస్యం అయింది. దింతో 2021 సెప్టెంబరు 19న ఓట్లు ఫలితాలు వెల్లడయ్యాయి. 82 ఎంపిటిసి స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. వీటిలో వైసిపి 77 స్థానాల్లో, జనసేన, ఇండిపెండెంట్ అభ్యర్థులు రెండేసి స్థానాల్లో, టిడిపి ఒక స్థానంలో ఏకగ్రీవమయింది. వివిధ కారణాలతో రాజమహేంద్రవరం రూరల్ జడ్‌పిటిసి స్థానానికి, 5 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరగలేదు. 234 జడ్‌పిటిసి అభ్యర్థులు, 2,620 ఎంపిటిసి అభ్యర్థులు పోటీలో నిలిచారు. 17,91,531 ఎంపిటిసి ఓట్లు, 19,23,295 జడ్‌పిటిసి ఓట్లు లెక్కింపు జరిపారు. ఇప్పుడు జిల్లాల విభజన జరగడంతో ఆయా జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణలో స్థానిక ఎన్నికలు జరగనున్నాయి.

11న ఆక్వా రైతుల రాష్ట్ర సదస్సు

- ఆక్వా రైతులు పాల్గొని జయప్రదం చేయాలి
- రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ సిఐటియు పిలుపు



మాట్లాడుతున్న ప్రజాసంఘాలు, సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - అమలాపురం

సెప్టెంబర్ 11వ తేదీ విజయవాడలో ఈ నెల 11న నిర్వహించనున్న ఆక్వా రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక, కెవిపిఎస్ సిఐటియు సంఘాలు పిలుపునిచ్చాయి. మంగళవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టి బత్తుల తులసిరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ వికిలీ ఎగు మతులపై ట్రంప్ - అమెరికా ప్రభుత్వం 50 శాతం పన్నులు విధించడం అన్యాయం దారుణం పైగా 50 శాతం పన్ను కనబడుతున్న ఇది ఆచరణలో ఇతర పన్నులతో కలిసి 59.72 శాతం కానుందన్నారు.. ఈ పన్నుల భారం మన దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుంది. తక్షణం ఈ ఒప్పం దాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ పన్నుల భారం రాష్ట్రంలోని ఆక్వా రంగాన్ని తీవ్రంగా దెబ్బ తీస్తుందన్నారు. దేశ ఉత్పత్తి 9 లక్షల టన్నుల్లో 70 శాతం దేశ ఎగుమతుల్లో 60 శాతం ఆంధ్ర నుండే ఇందులో 28 నుంచి 30 శాతం అమెరికాకు వెళుతోందన్నారు. ఆంధ్ర నుంచి రూ.25,000 నుంచి రూ.30,000 కోట్లు విలువైన రొయ్యల ఉత్పత్తిలో సింహభాగం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచే ఉమ్మడి తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాల నుండి ఇటీవల కాలంలో రాయలసీమ జిల్లాల్లో కూడా ఉత్పత్తి జరుగుతోందన్నారు. రాష్ట్రంలో 2.50 లక్షల రొయ్యల రైతులుంటారని అంచనా అని మొత్తం ఆక్వా రంగంపై 30-40 లక్షల మంది ప్రత్యక్ష పరోక్ష ఉపాధి పొందుతున్నారని అంచనా ఉందన్నారు. ఈ ఒప్పం దాల వల్ల పెరిగిన 50 శాతం సుంకాల వల్ల వీళ్లంతా తీవ్రంగా నష్టపోతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం, ఆక్వా రంగం, రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయా లని ఆది మన ప్రభుత్వాలు చేస్తున్నట్లు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఈ ఒప్పందం చేసుకోవాలని లేని పక్షంలో ఆందోళన రాష్ట్ర వ్యాప్తంగా రూపుదిద్దుకుం టుందని హెచ్చరించారు.

యుటిఎఫ్ రణభేరిని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-రాజోలు

ఆర్థిక విద్యారంగ సమస్యలపై యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఈనెల 15 నుంచి 19 వరకు తలపెట్టిన రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యుటిఎఫ్ పిలుపునిచ్చింది. మంగళవారం రాజోలు ఎంఆర్సి వద్ద రాజోలు మండల శాఖ ఆధ్వర్యంలో రణభేరి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచినా విద్యారంగంలో ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేద ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే పిఆర్సి కమిషన్ నియమించి మధ్యంతర భృతిని ప్రకటించాలని, ఇప్పటికే పెండింగ్లో ఉన్న నాలుగు డిఎలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అడబాల కాశీ విశ్వేశ్వరరావు, జిల్లా ట్రెజరర్ సిహెచ్.కేశవరావు, జిల్లా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బేతినీడి శ్రీనివాసరావు, జిల్లా కుటుంబ సంక్షేమ సంఘం డైరెక్టర్ ఉండపల్లి శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షులు కె.రాజబాబు, మండల శాఖ ప్రధాన కార్యదర్శి కెవిఎస్ఎన్.బాబు, ట్రెజరర్ కె.రామ దుర్గారావు, అప్పారి దుర్గాప్రసాద్, మల్కిపురం మండల శాఖ అధ్యక్షులు యు.మోహన్, ప్రధాన కార్యదర్శి జెపి, పి. గన్నవరం అధ్యక్షులు డి.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రణభేరి పోస్టర్ ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు



భట్నవిల్లిలో 5కె రన్‌లో పాల్గొన్న విద్యార్థులు

ఎయిడ్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఎయిడ్స్ నివారణపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచు కోవాలని, ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన చికిత్స కన్నా నిర్మూలనే ముఖ్యమని జిల్లా ఎయిడ్స్, లెప్రసీ, టిబి నియంత్రణ అధికారిని డాక్టర్ సిహెచ్ వి.భరత్ లక్ష్మి తెలిపారు. మంగళవారం జాతీయ ఎయిడ్స్ నియంత్రణలో భాగంగా స్థానిక భట్నవిల్లి జంక్షన్ నుండి రోళ్ళపాలెం వరకు 5 కే మార్థాన్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. విజేతల్లో ప్రథమ బహుమతికి రూ.10 వేలు, ద్వితీయ బహుమతికి రూ.7 వేలు గెలుపొందారు. ఈ కార్యక్రమలో టిబి అధికారి పి. బాలాజీ, క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ ఎ.బుజ్జి బాబు, క్లినికల్ సర్వీస్ ఆఫీసర్ ఎం.వి.రత్న రాజులు, జిల్లాలో 12 ప్రభుత్వ, ప్రవేట్ డిగ్రీ కాలేజీలు, 105 మంది విద్యార్థిని, విద్యార్థులు,12 మంది ఫిజికల్ డైరెక్టర్లు, కోస్టల్ నెట్ వర్క్ ప్రెసిడెంట్ రాణి, టిబి డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట: 5కె మారథాన్ రన్ కార్యక్రమంలో కొత్తపేట వికెవి.డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి నగదు బహుమతులను గెలుచుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెపి రాజు తెలిపారు. కళాశాల ఆవరణలో ఆయన వివరాలు తెలిపారు.

మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి - రాజోలు

మహిళలు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి ఆర్థికంగా స్థిరపడాలని ఎం ఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. మంగళవారం శివకోటి గురుకుల పాఠశాల ఆవరణలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ జయచంద్ర గాంధీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉద్యమ్ రిజిస్ట్రేషన్ అవగాహనా సదస్సుకు ఎమ్మెల్యే దేవ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల లో ఉన్న మహిళలు సూక్ష్మ, చిన్న తరహా, మధ్య తరహా పారిశ్రామిక యూనిట్లు నెలకొల్పు కొనేం దుకు ఉద్యమ్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని న్నారు. ఏ యూనిట్లు ఎంచుకుంటే లాభం వస్తుంది. బ్యాంకుల నుండి రుణాలు ఎలా పొందాలి, ఎంత సబ్సిడీ వస్తుంది అనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి మహిళా లక్షాధికారి కావాలనేదే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలు ఎంపిపి కడలి శ్రీదుర్గ, డిఐసి జనరల్ మేనేజర్ ఎస్.అరుణ, రాజోలు నియోజకవర్గ ప్రత్యేక అధికారి కృష్ణ మూర్తి, ఎల్‌డిఎం.వర్మ, ఎపిఎమ్ గాది భూపతి వర్మ, నాయకులు చాగంటి స్వామి, సూరిశెట్టి శ్రీను, కసుకుర్తి త్రినాథ్ స్వామి, పినిశెట్టి బుజ్జి, మండల సమాఖ్య యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

నేడు డిగ్రీ కళాశాల్లో జాబ్ మేళా

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల్లో బుధవారం ఉదయం 10 గంటల నుంచి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె.మనోహర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14 బహుళ జాతి కంపెనీలు, మల్టీనేషనల్ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.

కూటమి ప్రభుత్వంపై అన్నదాత పోరు

పాల్గొన్న వైసిపి శ్రేణులు




అమలాపురంలో నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

రాష్ట్రంలో ఎరువుల బ్లాక్ మార్కెటింగ్, కృత్రిమ కొరత, అధిక ధరలతో రైతులను దగా చేయడాన్ని నిరసిస్తూ అన్నదాత పోరు పేరుతో కూటమి ప్రభుత్వంపై వైసిపి రణభేరి మోగించింది. ఈ సందర్భంగ మంగళవారం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం, కొత్తపేట, రామచంద్రపురంలో వైసిపి నాయకులు అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సమస్యలను పరిష్కరించాలని అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

అమలాపురం: రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, అమలాపురం నియోజకవర్గంలో వైసిపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ నాయకత్వంలో రైతులు, వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ర్యాలీగా ముమ్మిడివరం ఆర్‌డిఒ కార్యాలయానికి చేరుకున్న వారు వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో ముమ్మిడివరం మాజీ ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్, రాజోలు మాజీ ఎంఎల్‌ఎ గొల్లపల్లి సూర్యారావు, అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తపేట: జిల్లా వైసిపి అధ్యక్షులు జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అన్నదాత పోరు కార్యక్రమంలో అమలాపురం మాజీ ఎంపి చింతా అనురాధ, పార్టీ నేతలు, నాయకులు, రైతులు కలిసి ఆర్‌డిఒకు రైతు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు.



కొత్తపేటలో ఆర్‌డిఒకు వైసిపి నేతల వినతిపత్రం అందజేత



రామచంద్రపురం ఆర్‌డిఒ వినతిపత్రం ఇస్తున్న పిల్లి సూర్యప్రకాష్

ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు, ప్రజా ప్రతి నిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

రామచంద్రపురం: యూరియా కొరత పై రైతుల పక్షాన వైసిపి ఆధ్వర్యంలో రామచంద్రపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో ఈ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో రైతులు, నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆర్‌డిఒకు వినతి పత్రం అందజేశార కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల పరిశీలకులు జక్కంపూడి విజయలక్ష్మి, రాష్ట్ర విభాగం నాయకులు కొవ్వూరి త్రినాథరెడ్డి, రామచంద్రపురం మండల కన్వీనర్ పోలినాటి వరప్రసాద్, గంగవరం మండలం కన్వీనర్ పెట్టా శ్రీనివాస్, పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, రామచంద్రపురం మండల అధ్యక్షులు అంబటి భవానీ. వాడ్రేవు సాయిప్రసాద్, రైతులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పేరూరులో దోమల నిర్మూలన మందు స్ప్రే పరిశీలిస్తున్న పిహెచ్‌సి సిబ్బంది

దోమల కుట్టకుండా చూసుకోవాలి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

సీజనల్ వ్యాధుల దృష్ట్యా దోమల బారిన పడకుండా ప్రజలు పాటించాలని పేరూరు గ్రామ సర్పంచ్ దాసరి అరుణ అన్నారు. మంగళవారం అమలాపురం మండలం పేరూరు గ్రామం ఇంది రానగర్ కాలనీ లో సర్పంచ్ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొని పారిశుధ్య సిబ్బందితో దోమల నిర్మూలన మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దోమల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటూ గ్రామస్తులను కోరారు. చుట్టూ ఉన్న ప్రదేశా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలంటు విజ్ఞప్తి చేశారు.

ఒప్పందాల అమలు కోసం 12న ధర్నా

ప్రజాశక్తి - ఆలమూరు

ఒఎన్‌జిసి సంస్థ తమతో చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయకుండా నిర్మాణాలు చేపడుతున్న ఆ సంస్థ రైతు వ్యతిరేక కార్యకలాపాలకు నిరసనగా ఒఎన్‌జిసి మండపేట జిసిఎస్ పరిధిలో గల రైతులంతా ఈ నెల 12న ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఒఎన్‌జిసి సంస్థ గత సంవత్సరం అక్టోబర్ 15న అధికారుల సమక్షంలో భూసేకరణలో భాగంగా 15.52 ఎకరాల భూమి కొనుగోలు నిమిత్తం తమతో ఒప్పందం చేసుకుందని రైతులు తెలియజేశారు. అయితే ఇప్పటివరకు తమకు ఏ విధమైన చెల్లింపులు చేయకుండా, ఒప్పందంలో అంశాలను అమలు చేయకుండానే సదరు భూమిలో ఒఎన్‌జిసి తన నిర్మాణాలను చేపడుతుందన్నారు. రైతులని ఇబ్బంది పెడుతూ వారికి అమలు చేయవలసిన భూ కొనుగోలు లావాదేవీలు అమలుచేయడం లేదన్నారు. ఒఎన్‌జిసి వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులందరూ తమకు మద్దతు పలుకుతారని తెలిపారు. ధర్నాకు పూర్తిగా సహకరించాలని కోరుతూ రైతులు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పెదపల్ల రైతులతో తహశీల్దార్ కెజె.ప్రకాష్ బాబు, ఎస్ఐ జి.నరేష్‌కు మంగళవారం వినతి పత్రాలు అందజేశారు.

ఆటో కార్మికులను ఆదుకోవాలని నిరసన

ప్రజాశక్తి -రామచంద్రపురం

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం కారణంగా రోడ్డున పడ్డ ఆటో కార్మికులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. రామచంద్రపురం పరిసర ప్రాంతాల ఆటో వర్కర్స్ యూనియన్స్ ఆధ్వర్యంలో మంగళవారంఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు నూకల బలరాం, రామచంద్రపురం టౌన్ ప్రెసిడెంట్ ఆకుమర్తి సూరిబాబు, టౌన్ సెక్రటరీ ఖండవల్లి పార్థు , టౌన్ జాయింట్ సెక్రటరీ బూర బాలరాజు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించింది దానికి మేము వ్యతిరేకం కాదని, ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని, సంవత్సరానికి ప్రతి ఆటోడ్రైవర్‌కి వాహన మిత్ర రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 15 నుండి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల ఆటో కార్మికులకు కిరాయిలు తగ్గాయన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయాలి అన్నారు. జిఒ నెంబర్ 21 రద్దు చేయాలి .అన్ని రకాల ఫీజులు పెనాల్టీలు తగ్గించాలన్నారు. కార్యక్రమంలో సవరపు మధు, మందపల్లి సతీష్, బొంగా ఏసు, పిల్లి విజయకుమార్, పెందుర్తి ప్రసాద్, పలేవల బాపిరాజు, కోట రవికుమార్, కోటి సత్యబాబు, సవరపు దానయ్య, పలవెల పోతురాజు, టౌన్ నాయకులు, పసలపూడి ప్రెసిడెంట్ గోపి, అచ్చరాజు, బోస్ బొమ్మ సెంటర్ ప్రెసిడెంట్ జ్యోతి బాబు, ద్రాక్షారావయ టౌన్ ప్రెసిడెంట్ బొమ్ము సత్యనారాయణ, రామచంద్రపురం, ద్రాక్షారామ, పసలపూడి, చెల్లూరు, వెంటూరు ఆటో కార్మికులు భారీగా పాల్గొన్నారు. **కె.గంగవరంలో..** రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు పాస్ నేపథ్యంలో నష్టపోతున్న ఆటో డ్రైవర్లను వెంటనే ఆదుకోవాలి కె.గంగవరం మండల కేంద్రం మెయిన్ సెంటర్లో గంగవరం, పామూరు. దంగేరు. సెంటర్లకు చెందిన ఆటో యూనియన్ కార్మికులు, భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్వర్ణ దుర్గ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ దొంగల అజయ్ కుమార్, వినాయక ఆంజనేయ ఆటో యూనియన్ జంగం శివ, శ్రీ లక్ష్మీ దుర్గ ఆటో యూనియన్ వల్ల వెంకట రమణ, భారత కార్మిక సంఘాల సమైక్య నాయకులు చింతా రాజారెడ్డి, అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు సంఘం వెంటపల్లి భీమశంకరం, బత్తుల సత్య నారాయణ, వి శ్రీను, కాశీ లెనిన్ బాబు, దారా కిషోర్, దాకే శివ, మందపల్లి బుజ్జిరాజు తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రపురంలో ఆటో కార్మికుల ధర్నా

ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలి

ప్రజాశక్తి - మండపేట

విద్యార్థులంతా ఆర్థిక అక్షరాస్యతను కలిగి ఉండాలని మండపేట టౌన్ సిఐ డి.సురేష్ అన్నారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్‌షాప్ పేరిట మంగళవారం మండపేట అపోస్థలిక్ స్కూల్లో జరిగిన అవగాహనా సదస్సులో సిఐ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సొసైటీఫర్ సోషల్ ట్రాన్స్‌ఫార్మేషన్ సంస్థ డైరెక్టర్ వి.ఆంజనేయులు ఆధ్వర్యం లో ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో పలు విషయాలపై సిఐ విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమస్యలు ఏమైనా ఎదురైతే ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ పివిబి.రావు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ ఎం.రామునాయుడు, అపోస్తొలిక్ స్కూల్ ఛైర్మన్ ప్రసాద్ పాల్, స్కూల్ ప్రిన్సిపల్ దమయంతి, నిర్వాహక రిసోర్స్‌పర్సన్ వై. బాబురావు తదితరులు పాల్గొన్నారు.



ఫీల్డ్ ట్రిప్ లో మోడ్రన్ విద్యార్థులు

పవర్ స్టేషన్‌ను సందర్శించిన మోడరన్ ఐఐటి విద్యార్థులు

ప్రజాశక్తి - రామచంద్రపురం


రామచంద్రపురం పట్టణానికి చెందిన ఎస్‌ఎంటి జిఎండి మోడరన్ ఐఐటి స్కూల్ విద్యార్థులు మంగళవారం ఎడ్యుకేషనల్ ఫీల్డ్ ట్రిప్ నిమిత్తం రాజమండ్రి, బొమ్మూరు, కడియం, ద్వారపూడి సందర్శించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి మాట్లాడుతూ బొమ్మూరు పవర్ స్టేషన్ సందర్శన ద్వారా సైన్స్ పరిజ్ఞానాన్ని, గైట్ కళాశాల సందర్శన ద్వారా గణిత పరిజ్ఞానాన్ని, కడియం నర్సరీలు సందర్శన ద్వారా జీవశాస్త్ర పరిజ్ఞానాన్ని, ద్వారపూడి ఆలయాల సందర్శన ద్వారా ఆధ్యాత్మిక భావాన్ని విద్యార్థులు పొందాలనే ఉద్దేశంతో ఈ ఎడ్యుకేషనల్ ఫీల్డ్ ట్రిప్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి.రావు మాట్లాడుతూ ఐఐటీ లెజెండ్ డాక్టర్ చుక్కారామయ్య మార్గదర్శకత్వంలో తమ విద్యాసంస్థల్లో ఐఐటీ కోర్సు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక కోర్సు వల్ల విద్యార్థి భవిష్యత్తులో ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి పరీక్షల్లో ఉన్నతమైన ప్రతిభ చూపగలడని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మోడరన్ హైస్కూల్ స్టాఫ్, ఐఐటీ సెక్షన్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

ఎంఇఒ-2గా సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండల విద్యాశాఖ అధికారి-2గా అడబాల సత్యనారాయణ నియమితులయ్యారు. ఈయన మంగళవారం బాధ్యతలను స్వీకరించారు . ఈయన అయినవిల్లి మండలం వీరవల్లిపాలెం జడ్‌పి పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తూ పదోన్నతపై ఆత్రేయపురం వచ్చా రు. ఈయనను ప్రధానోపాధ్యాయులు వంశీకృష్ణ, సూరిబాబు, కృష్ణారెడ్డి, వీర ప్రకాష్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఎస్‌విఐఎన్ఎస్.ప్రసాద్, దొరబాబు తదితరులు కలిశారు.

కార్టూ'నిజం'



నేరాలు ఘోరాలు

క్యాష్ బ్యాగ్ చోరీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మెయిన్ రోడ్‌లోని కుమార్ జ్యువెలరీ షాపు యజమాని క్యాష్ బ్యాగ్‌ను గుర్తు తెలియని వ్యక్తి దోచుకుపోయాడు. షాప్ యజమాని కాకినాడ శివాజీ మంగళవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో షాపు మూసివేసి క్యాష్ బ్యాగ్ పక్కన పెట్టి షాపుకి తాళాలు వేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి క్యాష్ బ్యాగ్ పట్టుకొని పరారయ్యాడు. బ్యాగులో సుమారు 2 లక్షలు ఉంటుందని యజమాని తెలిపారు. వెంటనే యజమాని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఎస్ఐ వి.మౌనిక కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లారీ డ్రైవర్‌కు జైలు శిక్ష

ప్రజాశక్తి - గండేపల్లి

రోడ్డు ప్రమాద కేసులో డ్రైవర్‌కు జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ శివనాగు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలావున్నాయి..కర్ణాటక రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ హుస్సేన్ 2020 మే 10వ తేదీ ఉదయం 7 గంటలకు మురారి జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ప్రయాణికుడు గులివిందల సత్య నారాయణ తీవ్రగాయాలయ్యాయి. రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి 11వ తేదీన మృతి చెందాడు. ఈ ప్రమాదంలో ఆయన పిల్లలు జహ్నవి, పార్థు గాయపడ్డారు. అప్పటి ఎస్ఐ టి.తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసులో నిందితుడైన హుస్సేన్‌కి జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎల్.దేవీరత్నకుమారి 6 నెలల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించారు. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరపున ఆకుల లీలా నాగరోజా వాదనలు వినిపించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మల్లేపల్లి గ్రామానికి చెందిన మదపాటి సూరిబాబు(35) రోజువారి పని నిమిత్తం మంగళవారం తాళ్లూరు వెళ్లాడు. తిరిగి వచ్చే క్రమంలో తాళ్లూరుకి- బొర్రంపాలెంకి మధ్య రోడ్డు ప్రక్కన నిలబడిన సూరిబాబును ప్రయివేటు ట్రావెల్ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ యువి.శివనాగబాబు తెలిపారు.

అత్యాచారం కేసు నమోదు

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం గ్రామానికి చెందిన ఒక బాలికపై అత్యాచారం ఘటనకు సంబంధించి కేసు నమోదు చేశామని ఎస్ఐ విఎన్‌వి.పవన్‌కుమార్ తెలిపారు. గోకవరం గ్రామానికి చెందిన మాగపు గాంధీ బాలికను ప్రేమలోకి దింపాడు. తన తల్లిదండ్రులకు పరిచయం చేస్తానంటూ బాలికను ఈ ఏడాది ఆగస్టు 8వ తేదీ ఉదయం 10.30 గంటలు సమయంలో తీసుకెళ్లాడు. గోకవరం గ్రామంలో ఆదిత్య హాస్పిటల్ వెనుక వీధిలోకి తీసుకువెళ్లి అక్కడ ఇంట్లో ఉంచాడు. తినేందుకు బిర్యానీ తీసుకొచ్చేందుకు గాంధీ బయటకు వెళ్లాడు. ఈ సమయంలో గోకవరం గ్రామానికి చెందిన గునిపే కిరణ్ బాలిక ఉన్న గదిలోకి ప్రవేశించి అత్యాచారం చేశాడు. ఈ మేరకు బాలిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

గాయపడిన మహిళ మృతి

ప్రజాశక్తి - పెరవలి

బైకు ఢీకొనడంతో గాయపడిన రావులపాలెం మండలం రావులపాడుకు చెందిన మహిళ కొప్పిశెట్టి వెంకయమ్మ(68) పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందింది. వెంకయమ్మ ఈ నెల 8న కడింపాడులో బంధువులను కలిసేందుకు వెళ్లింది. కడింపాడు సెంటర్‌లో దిగి బందువుల ఇంటికి వెళ్లేందుకు బైపాస్ రోడ్డు దాటుతుండగా బైకు ఢీకొంది. ఈ ప్రమాదంలో వెంకయమ్మ తీవ్రంగా గాయపడింది. ఆమెను వెంటనే తణుకులోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఆమె మంగళవారం మృతి చెందింది. ఆమె కుమారుడు కొప్పిశెట్టి వీరభద్రం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

విద్యుత్ షాక్ గురై వ్యక్తి మృతి చెందిన ఘటన కపిలేశ్వరపురం మండలం పడమర ఖండ్రిక గ్రామంలో మంగళవారం జరిగింది. అంగర పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం .. టేకి గ్రామానికి చెందిన వాసంశెట్టి శ్రీనివాస్(30) పడమరఖండ్రిక గ్రామంలో ఇంటి నిర్మాణ పనులు చేస్తున్నాడు. పనుల్లో భాగంగా స్లాబ్ సెంటరింగ్ పనుల కోసం ఇనుప ఊచలను బిల్డింగ్ పైకి లాగు తుండగా అక్కడే ఉన్న 11 కెవివిద్యుత్ వైర్లు తగలడంతో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు.అక్కడే ఉన్న మరో ఇద్దరు వనుం శ్రీను, గుత్తుల శివకృష్ణలకు స్వల్ప గాయాలు కావడంతో కపిలేశ్వరపురం సిహెచ్‌సికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుని భార్య కుమారి ఫిర్యాదు మేరకు ఎస్ఐ హరీష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా మృతునికి భార్య కుమారి, 8, 6 సంవత్సరాల కుమారులు ఉన్నారు. చిన్న వయసులోనే శ్రీనివాస్ మతి చెందడం పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి.

రూ.1.5 లక్షల ఎరువులు సీజ్

ప్రజాశక్తి - అంబాజీపేట

వ్యవసాయ శాఖ మరియు విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్ మెంట్ (రాజమండ్రి) ఆధ్వర్యంలో మాచవరంలో ఎరువుల దుకాణాలను మంగళవారం తనిఖీ చేశారు. విజిలెన్స్ టీం మరియు మండల వ్యవసాయ అధికాధికారి ఎ.ధర్మ ప్రసాద్ శ్రీ సుభాష్ ట్రేడర్స్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి చేశారు. ఈ తనిఖీల్లో 5.20 మెట్రిక్ టన్నులు రూ.1 లక్షా 15 వేల 370 విలువైన సరుకు సీజ్ చేసి జెసి కోర్టుకు సమర్పించామని ఎఓ తెలిపారు.ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిఎస్‌పి ఎస్.తాతారావు (రాజమండ్రి), డిసిటిఒఎమ్.నవీన్ కుమార్, కానిస్టేబుల్ శివకుమార్, ఎఇఒ జాబెజ్ శాస్త్రి పాల్గొన్నారు.

న్యాయం చేయాలని ఆర్‌డిఒకు వినతి

బాధితులకు అండగా కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి - అమలాపురం



ఫిర్యాదు చేస్తున్న నౌండ్రు మీనాక్షి

తనకు, తన కుమారునికి న్యాయం చేయాలని ఒక మహిళ మంగళవారం అమలాపురం ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేసింది. అమలాపురం జానికిపేటకు చెందిన తన పేరు నౌండ్రు మీనాక్షి అని తనకు నౌండ్రు జగదీశ్‌కుమార్‌తో తొమ్మిదేళ్ల క్రితం వివాహమైందని తెలిపింది. మాకు ఒక బాబు ఉన్నాడని తెలిపింది. నా భర్త అనారోగ్యంతో 2023లో మరణించాడని చెప్పింది. తరువాత నాకు కొద్దిరోజులుగా అనారోగ్యంగాకారణంగా మా పుట్టింటికి నా కుమారుడిని తీసుకొని వెళ్లానని తెలిపింది. నాఆరోగ్యం కుదిటపడిన తరువాత ఈ నెల1న జానికిపేటలో గల నా ఇంట్లోకి నేను, నా కుమారుడిని తీసుకొని వెళ్లానని తెలిపింది. అయితే ఆ ఇంటిలోకి నన్ను, నా కుమారుడును వెళ్లనివ్వకుండా నా మరిదిలు, మా అత్త, నా ఆడపడుచులు అడ్డుపడి ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు న్యాయం చేయాలని అమలాపురంటౌన్ పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి ఈనెల 1న సిఐకి ఫిర్యాదు ఇచ్చానని తెలిపింది. కాని ఇంత వరకు నా ఫిర్యాదుపై నాకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తంచేసింది. నా భర్త ద్వారా సంక్రమించిన మా ఇంట్లోకి నన్ను, నా కుమారుడిని వెళ్లనివ్వకుండా ఇనుప గ్రిల్ వేసి అడ్డుపడు తున్న వారి నుంచి మమల్ని రక్షించాలని ఆర్‌డిఒకు విన్నవించింది. నా భర్త నిర్మించిన షాపుల ద్వారా వస్తున్న అద్దెలు మాకు చెందేలా చేయలని కోరింది. నన్ను, నా కుమారుడను నా భర్త కుటుంబ సభ్యులు పెడుతున్న ఇబ్బందుల నుంచి రక్షణ కల్పించి కోరింది. మా పై దాడికి వస్తున్న మా మరిదులు, మా అత్త, మా అడబడుచుపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయవలసిందిగా కోరింది. బాధిత తల్లి, కుమారుడులకు మద్దతుగా కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం అండగా నిలిచింది. కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.ఒంటరి మహిళకు న్యాయం జరిగే వరకూ పోరాడతామన్నారు.

సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి

కొత్తపేట: రాష్ట్రంలో, యూరియా నిల్వలు సంవృద్ధిగా ఉన్నాయని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు తెలియజేశారు. మంగళవారం వానపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో ఆయన ఆకస్మికంగా పర్యటించారు. సొసైటీలో యూరియా నిల్వలు గురించి ఆరా తీశారు.

యూరియాపై రైతులకు అవగాహనా సదస్సు

ఆలమూరు: మండలంలోని మడికి పంచాయతీ వద్ద తహశీల్దార్ కెజె.ప్రకాష్ బాబు అధ్యక్షతన వ్యవ సాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారిని బీమీనా రైతులకు యూరియాపై మంగళవారం ప్రత్యేక అవగాహనా సదస్సు నిర్వహించారు **కపిలేశ్వరపురం:** అంగర,పడమరఖండ్రిక, టేకి గ్రామాల రైతు సేవా కేంద్రాల వద్ద మంగళవారం యూరియా పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. **ఆత్రేయపురం**: మండలంలోని 17 గ్రామాల రైతులకు తమ పంట పొలాలకు ఎరువులు లభ్యతగా ఉన్నాయని వ్యవసాయ అధికారి భార్గవ మహేష్ అన్నారు. ఆత్రేయపురం, లొల్ల, కట్టుంగ గ్రామాలలో సొసైటీల వద్ద సభలు నిర్వహించారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునిగా పోతంశెట్టి

ప్రజాశక్తి - రావులపాలెం

స్థానిక ది చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునిగా పోతంశెట్టి కనికిరెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఎం. సూరిబాబు ఎంపికయ్యారు. మంగళవారం చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో అధ్యక్షుడు కర్రి నాగిరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అధ్యక్షునిగా పోతంశెట్టి కనికిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎం.సూరిబాబు, ఉపాధ్యక్షునిగా కర్రి శ్రీనివాసరెడ్డి, ఆకుల శివశంకర్, మామిడిశెట్టి సోమరాజు, సహ కార్యదర్శులుగా మన్యం ప్రదీప్, కొవ్వూరి వంశీకృష్ణ, నీల కంఠం, కోశాధికారిగా మండవిల్లి నగేష్, సహకోశాధికారిగా కె.నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.



ఈతకోట అగ్నిబాధితులకు చెక్కును అందజేస్తున్న సేవా సంస్థ సభ్యులు

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - రావులపాలెం

ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి అన్నపూర్ణ దేవి సేవా సంస్థ ఆపన్నహస్తం అందించారు. ఈతకోట అగ్ని ప్రమాదంలో పెంకుటిల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. బాధితులు కొల్లి సత్యవతిని ఆమె కుటుంబ సభ్యులను మంగళవారం రావులపాలెంకు చెందిన కాశీ అన్నపూర్ణదేవి సేవా సంస్థ ఆధ్వర్యంలో సభ్యులు పరామర్శించారు. బాధిత కుటుంబాలకు 30,116 రూ చెక్కును ఆర్థిక సాయంగా అందజేశారు. వీటితో పాటు సంస్థ వారు దుస్తులు, బియ్యం నిత్యావసర సరుకులు, మంచం,టేబుల్ ఫ్యాన్ సంస్థ సభ్యులు అందజేశారు. అన్నపూర్ణదేవి సేవా సంస్థ సభ్యుడు వెలగల కాశీరెడ్డి మంచాలు, పరుపులు, తలగడలు, దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బలక్ష్మి నాగేశ్వరరావు, మిర్యాల రాము, జవ్వాది శ్రీను,సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా సూర్య భాస్కరరావు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర గ్రామానికి చెందిన మేకా సూర్య భాస్కరరావు కమ్మ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు విడుదల చేసినట్లు భాస్కర్ రావు మంగళవారం విలేకరులకు తెలిపారు. ఆయన జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్నారు.

బిసి కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఫణికుమార్

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

సఖినేటిపల్లి మండలం జనసేన పార్టీ మండలాధ్యక్షులు గుబ్బల ఫణికుమార్‌ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బిసి కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించింది. ఈ సందర్భంగా ఆయన మంగళవారం రామేశ్వరం గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ తన నియమానికి సహకరించిన రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్, జనసేన నాయకులు, జనసైనికులకు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీనివాస్‌ను కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి - అయినవిల్లి

ముమ్మడివరం, మండపేట, అమలాపురం పార్లమెంటు నియోజకవర్గాలకు వైసిపి రాష్ట్ర కార్యదర్శిలుగా నియమితులైన చెల్లుబోయిన శ్రీనివాసరావును మంగళవారం పార్టీ సీనియర్ నాయ కులు ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అంబాజీపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ డైరెక్టర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా యువజన విభాగం మాజీ జనరల్ సెక్రెటరీ చేట్ల రామారావు, మానేపల్లి గ్రామ ఉప సర్పంచ్ ఉండ్రాజవరపు దుర్గారావు, పి.గన్నవరం మండలం పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు కొండేటి నాని తదితరులు పాల్గొన్నారు.

రోగులకు రొట్టెల పంపిణీ

ప్రజాశక్తి- రామచంద్రపురం

పట్నంలోని ఏరియా హాస్పిటల్ లో పోలిశెట్టి లక్ష్మిసుబ్బారావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు,జనసేన పార్టీ ఇంచార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గొల్లపల్లి కృష్ణ, పట్టణ జనసేన నాయకుల పర్యవేక్షణలో మంగళవారం ఏరియా ఆసుపత్రిలో పాలు, రొట్టెలు గర్భిణులకు, బాలింతలకు, ఇతర రోగులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు



పంపిణీ చేస్తున్న బండారులంక సర్పంచ్

ఎలుకల నిర్మూలన మందు పంపిణీ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ పెనుమల సునీత ఆధ్వర్యంలో మంగళవారం బండారులంక రైతు సేవా కేంద్రంలో రైతులకు ఎలుకల మందు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** రైతులంతా బ్రోమోడైయోలిన్ మందును ఏకకాలంలో వినియోగించి సామూ హిక ఎలుకల నిర్మూలనకు కృషి చేయాలని ముమ్మిడివరం ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ యల మంచిలి బాలరాజు సూచించారు. రాజుపాలెంలో మంగళవారం మండల సహాయ వ్యవసాయ అధికారి కష్ణయ్య ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నిర్మూలన కై బ్రోమో డైయోలిన్ పంపిణీ చేశారు. **మామిడికుదురు:** రైతులంతా సామూ హిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టాలని మండల వ్యవసాయాధికారి వివి.సత్యనారాయణ పేర్కొన్నారు. నగరంలో సర్పంచ్ జాలెం రమణ కుమారి అధ్యక్షతన మంగళవారం సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం జరిగింది.

ఘనంగా నరసింహారావు పుట్టిన రోజు

ప్రజాశక్తి - ముమ్మిడివరం



నరసింహారావును సత్కరిస్తున్న ఎంఎల్ఎ

సీనియర్ నాయకుడు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు తాడి నరసింహారావు పుట్టినరోజు వేడుకలు నాయ కులు, కార్యకర్తలు మరియు అభిమానుల సమక్షంలో మంగళ వారం ఘనంగా జరిగాయి. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక టిటిఆర్ నగర్‌లోని ఆయన స్వగహంలో జరిగిన వేడుకల్లో ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పాల్గొని నరసింహారావుకు బొకే ఇచ్చి, శాలువాతో సత్కరించారు. అనంతరం అభిమా నులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను ఎంఎల్ఎ సమక్షంలో కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు పాలు, బ్రెడ్, పండ్లు పంచారు. కార్యక్రమంలో గుత్తు ల సాయి, చెల్లి అశోక్, గోలకోటి దొరబాబు, పొద్దోకు నారాయణ రావు, దొమ్మేటి రమణ కుమార్, రెడ్డి సుబ్బారావు, పిల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ వేగుళ్లకు సత్కారం

ప్రజాశక్తి - మండపేట

రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన నల్లూరు గ్రామానికి చెందిన మాచవరపు విజయ కుటుంబ సమేతంగా మంగళవారం ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమపై నమ్మకంతో డైరెక్టర్ పదవి రావటానికి కృషి చేసిన ఎంఎల్ఎ వేగుళ్లనుదుశ్శాలువాలతో సత్కరించి, మొక్కను అందజేసి కతజ్ఞతలు తెలిపారు.

వివాహిత అదృశ్యం

ప్రజాశక్తి - పెరవలి

ఖండవల్లి గ్రామానికి చెందిన వివాహిత పెచ్చెట్టి జ్యోత్స్న అదృశ్యమైంది. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. వినాయక చవితి పండుగకు ఖండవల్లిలో ఆమె పుట్టింటికి వచ్చింది. అప్పటి నుంచి ఖండల్లిలోనే ఉంటోంది. ఈ నెల 8న ఇంటి నుంచి కుమార్తె అదృశ్యమైంది. ఈ మేరకు తల్లి వనచర్ల లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆమె వివరాలు తెలిసిన వారు 9440796642 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు.

లారీ ఢీ కొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -ముమ్మిడివరం

లారీ ఢీ కొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఠాణేలంక, పళ్ళవారిపాలెం వెళ్లే ప్రధాన రహదారిపై రాజుపాలెం వద్ద మంగళవారం కొబ్బరి డొక్కల లోడుతో వెళ్తున్న హైజర్ లారీని తప్పించ బోయి మోటారు సైకిల్ పై వెళ్తున్న కూన లంక గ్రామానికి చెందిన కొప్పిశెట్టి గంగా రాజు(45) లారీ కింద పడి అక్కడిక క్కడే మృతి చెం దాడు. దీనిపై ఎస్ఐ డి.జ్వాలా సాగర్ కేసు నమోదు చేశారు.